విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 12, మార్చి 2025

ప్లాస్టిక్ కవర్ల విక్రయాలు నిషేధం : ఈవో

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీలో హెూటల్లు దుకాణం దారులు పాల ప్యాకెట్ విక్రయ కేంద్రాలు నిత్యవసర సరుకుల దుకాణం దారులు తదితర వ్యాపార కేంద్రాల వారు ప్లాస్టిక్ కవర్లు విక్రయించరాదని మంగళవారం శిరివెళ్ల మేజర్ పంచాయితీ ఈఓ. అశ్విని కుమార్ నోటీసులు జారీ చేశారు. ప్రభుత్వం కొన్ని ప్లాస్టిక్ కవర్ల విక్రయాలను నిషేధించినదని అందుకు విరుద్ధంగా ఎవరైనా విక్రయాలు జరిపితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని నోటీసు ద్వారా ఈఓ హెచ్చరించారు. ప్లాస్టిక్ కవర్ల కారణంగా పర్యావరణ పరిరక్షణకు పెను ప్రమాదం సంభవిస్తుందని ఈ కవర్లను ఆవులు గేదెలు ఇతర మూగజీవాలు తినడం వల్ల కొన్ని ప్రాంతాల్లో మరణిస్తున్నట్లు సూచించారు. ప్రస్తుతం మార్కెట్లో విచ్చల విడిగా దొరుకుతున్న ప్లాస్టిక్ కవర్లు భూమి లో కొన్ని వేల సంవత్సరాల కరిగిపోకుండా ఉంటాయన్నారు. ప్లాస్టిక్ నిషేధిత కార్యక్రమంపై బ్యానర్లు పోస్టర్ల ద్వారా, వ్యాపార కేంద్రాల నిర్వహకులతో సమావేశాలు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తామన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషిచేసి మానవ మనుగడకు దోహదపడాలని ఈఓ అశ్విని కుమార్ పేర్కొన్నారు.

ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన రత్న స్వామి

విశాలాంధ్ర - వెలుగోడు : మాజీ టీటీడీ ఈవో ధర్మారెడ్డి మంగళవారం వెలుగోడు పట్టణంలోని విద్యావేత్త రాయసం రత్నస్వామి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ధర్మారెడ్డి కాలేజీలో పని చేసిన విషయాలను గుర్తు చేసుకున్నారు. ప్రొఫెసర్ డాక్టర్ రాయశం రత్నస్వామి కాలేజీలను నెలకొల్పి ఎందరో విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలిపిన వ్యక్తి అని ధర్మారెడ్డి కొనియాడారు.

పీజీలో సీటు సాధించిన మెడికల్ ఆఫీసర్



విశాలాంధ్ర- అవుకు: ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ వినోద్ కుమార్ కర్నూలు పట్టణంలోని విశ్వభారతి మెడికల్ కళాశాలలో పీజీలో సీటు సాధించారని ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ యమున అన్నారు. ఈ సందర్భంగా ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అభినందన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఇక్కడ విధులు నిర్వహించిన సమయంలో సిబ్బంది సహకార మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సాంకేతిక ఆవిష్కరణలకు నాందీ

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : సాంకేతిక ఆవిష్కరణలకు నాంది బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ అని బోల్డ్ వ్యవస్థాపకులు, డిజైనర్ అక్షత్ బన్సల్ అభిప్రాయపడ్డారు. ఫ్యాషన్, టెక్నాలజీ, ఎంటర్ టైన్ మెంట్ భవిష్యత్తు కలయికతో వైజాగ్లో ప్రశాంతంగా మార్చినట్లు తెలిపారు. ఎల్లప్పుడూ సృజనాత్మక సరి హద్దులు అధిగమించడం ఫ్యాషన్ను ఒక కళారూపంగా పునర్వచించడం గురించి బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ జరుగు తుందని ఫెర్నాడ్ రికార్డ్ ఇండియా చీఫ్ మార్కెటింగ్ అధికారి, గ్లోబల్ బిజినెస్ డెవలప్మెంట్ హెడ్ కార్తీక్ మోహేంద్ర పేర్కొన్నారు. ఇందులో అద్భుతమైన కలెక్షన్, దాని వినూత్నమైన సాంకేతిక పరిజ్ఞానం ఒక అద్భుతమని అభివర్ణించారు. ఫ్యాషన్ అనుభవాల భవిష్యత్తును రూపొందించడానికి తాము కట్టుబడి ఉన్నామని ఎఫ్డిసిఐ చైర్మన్, సునీల్ సేథి వెల్లడించారు.

కలశ స్థాపనతో ప్రారంభమైన రామతీర్థ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన రామతీర్థం లక్ష్మి నరసింహ స్వామి, పుట్టాలమ్మ దేవత, పరశురామలింగేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో మంగళవారం బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం కలశ స్థాపన, ఉత్సవ ధ్వజారోహణ, రాత్రి చక్ర పెరుమాళ్ళ ఉత్సవం కార్యక్రమాలు జరిగాయి. ఉభయ దారులుగా దేవస్థానం వారు వ్యవహరించడం జరిగింది. కార్యనిర్వహణాధికారి సాయి జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఈ బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కృష్ణాపురం గ్రామం పెద్దలు, తెదేపా నాయకులు మాజీ సర్పంచ్లు రఘురామిరెడ్డి, శివారెడ్డి, ఆళ్లగడ్డ పట్టణ మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుండా మణి తదిత రులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల కాలంలో దేవస్థానము, గుండామనీల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు.

పంట నమోదు జాబితా ప్రదర్శన

విశాలాంధ్ర -అవుకు: మండలంలోని పంట నమోదు జాబితాను రైతు సేవా కేంద్రాలలో ఉంచామని మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ అన్నారు. మండలంలోని సుంకేసుల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ మాట్లాడుతూ మండలంలో రబీ సీజన్లో 14957 ఎకరాలలో 4994 మంది రైతులు సాగుచేసిన పంటల వివరాలను నమోదు చేశామని అన్నారు. రైతు సేవా కేంద్రాలలో ఈ నెల 20వ తేదీ వరకు పంట నమోదు జాబితా అందుబాటులో ఉంటుందని రైతులు పరిశీలించుకోవాలని అన్నారు. ఈ జాబితా ప్రదర్శన 21వ తేదీ వరకు ఉంటుందని విస్తీర్ణము, సాగుచేసిన పంటలలో ఏవైనా పొరపాట్లు ఉన్నట్లయితే రైతు సేవా కేంద్రం సిబ్బందికి తెలిపి సరిదిద్దుకోవాలని అన్నారు. 22వ తేదీ తర్వాత జాబితాలో ఎలాంటి సవరణలు చేసుకునే అవకాశం ఉండదని అన్నారు. ఉద్యానవన సహాయకులు పఠాన్ నాయక్, టిడిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, ప్రతాపరెడ్డి రైతులో పాల్గొన్నారు.

యువత పోరుకు తరలి రండి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : వైయస్ఆర్సీపీ ఆధ్వర్యంలో నేడు నిర్వహించే యువత పోరు కార్యక్రమానికి నంద్యాల కలెక్టరేట్కు యువకులు నిరుద్యోగులు విద్యార్థులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి బనగానపల్లి నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు పేరం నందకిషోర్ రెడ్డి మంగళవారం పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం యువత, విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, విద్యార్థులకు వసతి దీవెన, ఫీజు రీయింబర్స్మెంట్ తదితర పథకాలను అమలు చేయకుండా ప్రభుత్వం ఇబ్బంది కలిగిస్తున్నది అన్నారు. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు బనగానపల్లి మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి అభిమానులు కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.

పొలం పిలుస్తుంది కార్యక్రమం

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: కోవెలకుంట్ల మండల పరిధిలోని చిన్న కొప్పెర్ల గ్రామంలో ఆర్ బి కే నందు మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి నిరంజన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ పంటలకు సంబంధించిన పంట డేటాను గ్రామసభ నిర్వహించి, సోషల్ ఆడిట్ చేసుకొనుటకు కేంద్రం లిస్టు డిస్ప్లే చేయడం జరుగుతుందని తెలిపారు. అన్ని రైతు సేవా కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, రైతులు వారి వేసిన పంట వివరాలు సరిగా ఉన్నాయో లేదో చెక్ చేసుకొని ఏదైనా మార్పులు ఉన్నచో ఆర్బీకే సిబ్బందికి తెలియజేయలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

స్పందన స్ఫూర్తి ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ లైసెన్సు రద్దు చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర - నందికొట్కూరు: పట్టణంలో హాజీ నగర్లో ఉన్న స్పందన స్ఫూర్తి ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ లైసెన్స్ రద్దు చేసి, యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు సిపిఐ జిల్లా నాయకులు రఘురాం మూర్తి డిమాండ్ చేశారు. పట్టణంలో శేషశయనారెడ్డి నగర్లో స్పందన స్ఫూర్తి ప్రైవేట్ కంపెనీ వారి వేధింపులు తాళలేక ఆత్మహత్యాయత్నానికి ఉరికి పాల్పడిన అశు అనే మహిళా కుటుంబాన్ని మంగళవారం సిపిఐ బృందం పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల కుటుంబాలు, తమ కుటుంబ పోసిన కోసం ప్రైవేట్ ఫైనాన్స్ ను ఆశ్రయిస్తున్నారని ఈ జాబితాలో పట్టణంలోని హాజీ నగర్ నందు గల స్పందన ఫైనాన్స్ నందు అశు అనే మహిళ డెబ్బై ఐదు వేల రూపాయలు లోన్ తీసుకునీ, నెలకి ఆమె తీసుకున్న లోన్ కంతు మూడువేల ఆరువందల ఇరవైల చొప్పున పదిహైను కంతులు చెల్లించిందని మిగతా కంతులు లకోసం డబ్బులు తక్షణమే చెల్లించాలని శనివారం నాడు ఫైనాన్స్ ఏజంట్లు, మేనేజర్లు ఇంటి ముందు కూర్చొని అసభ్యపదజాలంతో ఆమెను దూషించారని ఆ మాటలకు మనస్తాపం చెందిన మహిళా ఇంట్లోకి వెళ్ళి ఉరివేసు కుందుకు ప్రయత్నించగా, పక్కింటివారు తలుపులు బద్దలు కొట్టి మహిళను కాపాడరన్నారు. స్పందన ఫైనాన్స్ వారు వడ్డీకి ప్రతి వడ్డీ వేస్తూ ప్రజలను నిలువునా ముంచు తున్నారని గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటివి కోకొల్లలుగా ఉన్నాయని లోన్ తీసుకున్న పాపానికి చచ్చినట్టు కట్టాల్సిందేననీ వేధిస్తున్నారన్నారు. ఈ అఘాయిత్యానికి కారకులైన స్పందన స్ఫూర్తి మేనేజ్మెంట్ పైన ఏజెంట్ల పైన కేసులు నమోదు చేసి, సంస్థ లైసెన్స్ రద్దుచేసి బాధిత కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించాలని, కాల్ మని చట్టం ప్రకారం కేసులు బనాయించాలని వారు డిమాండ్ చేశారు.

పేదలకు అందని ద్రాక్షలా మారిన ప్రభుత్వ వైద్యం : సీపీఐ

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు వైద్యం అందని ద్రాక్షలా మారిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్ ఆరోపించారు. సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రసాద్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాగా ఏర్పడినప్పటి నుంచి నూతనంగా వైద్యులు వచ్చారే కానీ వారు స్థానికంగా నివాసం ఉండకపోవడంతో సమయానికి అందుబాటులో లేకపోవడంతో రోగులకు సరైన వైద్యం అందడంలేదన్నారు. కొత్తగా వచ్చిన వైద్యులు రోగులు అడిగిన ప్రశ్నలకు వెటకారంతో సమాధానం చెబుతున్నారన్నారు. ఉదయం వేళల్లో షుగర్ పేషెంట్లు పరకడుపున పరీక్షలు చేయించుకోవడానికి వైద్యులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. నంద్యాల జిల్లాగా ఏర్పడిన ఇంత వరకు గుండెకు సంబంధించిన డాక్టర్లు లేరని, ఓపి దగ్గర పేషెంట్లు ఎక్కడి నుండో దూరప్రాంతాల నుండి వచ్చి గంటల కొద్దీ టచ్ ఫోన్లు లేక నిలుచుని ఇబ్బందులు

పడుతూ బాధపడుతున్నారని, ప్రభుత్వ వైద్య అధికారులు, డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఓ, వైద్యశాల ప్రిన్సిపాల్, సూపరింటెంట్ నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నప్పటికీ సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అనుచందంగా ఉన్నాయన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.నాగ రాముడు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు డి.శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వెర్రి స్వామి పాల్గొన్నారు.

మతవిద్వేశాలు రెచ్చగొట్టి ప్రసంగాలు చేసే వారిని అదుపు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : మతవిద్వేశాలు రెచ్చగొట్టే ప్రసంగాలు చేసేవారిని అదుపు చేయాలని, నంద్యాలలో శాంతియుత వాతావరణం కాపాడాలని నంద్యాల ముస్లిం జేఏసి నాయకులు విజ్ఞప్తి చేశారు. నంద్యాల ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మౌలానా అబ్దుల్లా రషాది, గౌరవాధ్యక్షులు ఎస్ఎండి అబులైస్ అబ్దుల్ సమద్ ల ఆధ్వర్యంలో నంద్యాల ఓఎస్డీని, వన్ టౌన్ సిఐని కలిసి నిన్న గాంధీచౌక్లో జరిగిన విశ్వహిందూ పరిషత్ ధర్నాలో కొంతమంది వక్తలు మత విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడారని, వారిపై ఎఫ్ఐఆర్ బుక్ చేసి వెంటనే వారిని అరెస్టు చేసి, నంద్యాలలో మత సామరస్యాన్ని కాపాడాలని వినతిపత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలను 80శాతం మెజారిటీగాను



20శాతం మైనారిటీలు గాను విడదీస్తూ వారిని అంట రానివారని, వారు అణిగిమనిగి ఉండాలని, భయపడుతూ బ్రతకాలని, వెధవలు అని తిట్టడం, ఉచ్చ పోస్తే కొట్టుకొనిపోతారని, తాటతీస్తాం అని మాట్లాడడం ఇవన్నీ మతసామరస్యంతో ఉన్న నంద్యాల వాతావరణాన్ని కలుషితం చేసి రాజకీయ పబ్బం గడుపుకొని, అనేక కులాలకు చెందిన ప్రజలను మైనారిటీలకు వ్యతిరేకంగా విభజించి వుసిగొల్ప దానికి మాత్రమే వీరి ధర్నా ఉద్దేశించిందని అన్నారు. భారతదేశ రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు ఇచ్చిందని, ఒక పౌరుడు ఇంకొక పౌరుడికి మత ప్రాతిపదికన భయపడుతూ బ్రతకాల్సిన అవసరం లేదని హితవు పలికారు. నంద్యాల ముస్లిం జేఏసీ కో కన్వీనర్లు సద్దాం హుస్సేన్, మస్తాన్, ట్రెజరర్ ఎస్పీ బాష, సభ్యులు బాబుల్లా, ఉస్మాన్, కలాం, మౌలానా అబ్దుల్ సలాం, సమీర్, రహమతుల్లా, కోహినూర్ మహబూబ్ బాష, సయ్యద్ అబ్దుల్ మునీర్, జాకీఉల్లా, జాకీర్, నూరుల్లా అబ్దుల్లా, హిదాయతుల్లా తదితరులు పాల్గొన్నారు.

చౌడేశ్వరి మాత ఆలయం హుండీ లెక్కింపు

విశాలాంధ్ర - బనగానపల్లె: మండలం పరిధిలోని నందవరం గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవత దేవస్థానం నందు నవంబర్ 17, 2024 నుండి మార్చి 10, 2025 వరకు హుండీ లెక్కించగా రూ.25,93,789లు, బంగారు వస్తువుల తూకం 37 గ్రాముల 250 మిల్లి గ్రాములు, వెండి వస్తువులు ఒక కేజీ 500 గ్రాములు వచ్చినట్లు ఈవో కామేశ్వరమ్మ తెలిపారు. హుండీ లెక్కింపులో దేవాదాయ శాఖ తనిఖీ అధికారి పి.హరిశ్చంద్ర రెడ్డి, ఆలయ అర్చకులు, నందవరం గ్రామీణ బ్యాంక్ క్యాషియర్ హర్ష ప్రవీణ్, ఆళ్లగడ్డ సేవ సమితి సంఘం వారు పాల్గొన్నారు.

లోకకళ్యాణార్థం ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - శ్రీశైలం: శ్రీశైల మహా క్షేత్రంలో లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ మంగళవారం నాడు సుబ్రహ్మణ్యస్వామికి బయలువీరభద్ర స్వామికి నందీశ్వరునికి ఆలయ అర్చక వేద పండితులు షోడశోపచార పూజలు నిర్వహించారు. లోక కళ్యాణాన్ని కాంక్షించి నిర్వహించే పూజలు శ్రీశైల క్షేత్రానికి వచ్చే భక్తుల కోరికలు త్వరగా తీరాలని, ప్రజల్లో ఆధ్యాత్మిక భక్తి భావాలు పెంపొందించేందుకు ప్రత్యేకంగా సర్కారీ సేవగా దేవస్థానం వారే ఈ పూజలను నిర్వహించడం జరుగుతుంది. ఆయా దేవతామూర్తులకు ఇష్టమైన తిథివార నక్షత్రపు రోజుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడం వలన క్షేత్ర అభివృద్ధితోపాటు క్షేత్రాన్ని దర్శించే భక్తుల కోరిన కోరికలు త్వరగా తీరుతాయని, నమ్మకంతో ఈ పూజలను దేవస్థానం వారు ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారు.

ఎస్టీ జాబితాలో చేర్చండి

విశాలాంధ్ర బ్యూరో-నంద్యాల : ఆంధ్రప్రదేశ్లో అత్యంత వెనుకబడ్డ సంచార జాతి బేడ బుడగజంగం కులమని, కేంద్ర ప్రభుత్వం బుడగ జంగ కులాన్ని షెడ్యూల్ జాతుల జాబితాలో చేర్చి వారికి న్యాయం చేయాలని నంద్యాల ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో కోరారు. మంగళవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వున్న అత్యంత వెనుకబడిన కులం బేడ బుడగ జంగం కులమని, వారికి విద్య, సంక్షేమ పథకాలు అందించి వారికీ మెరుగైన జీవనం కల్పించేందుకు కేంద్రం ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి నివేదించిందని ఎంపీ తెలిపారు.

అర్హులైన పేద ప్రజలందరి వినతులకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : పట్టణంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు రాష్ట్ర సీపీఐ పిలుపుమేరకు ఆత్మకూరు సిపిఐ తాలూకా కార్యదర్శి టి.ప్రతాప్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు పట్టణాల్లో రెండు సెంట్లు పల్లెలలో మూడు సెంట్లు స్థలం ఇస్తూ వారి ఇంటి నిర్మాణం కొరకు రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆత్మకూరు పట్టణంలోని పేద ప్రజల 712 అర్జీలను మున్సిపల్ కార్యాలయంలో అందం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ తాలూకా కార్యదర్శి టి.ప్రతాప్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేద ప్రజలకు పక్కా ఇల్లు కట్టిస్తామన్న వాగ్దానాన్ని అతి త్వరలో నెరవేర్చాలని. అర్హులైన ప్రతి ఒక్క నిరుపేదకు సొంతంటి కలలు నెరవేర్చాలని సిపిఐగా డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్ర కోస్తాలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మహిళా సంఘం తాలూకా కార్యదర్శి మూర్తుజాబి, కేజీ రోడ్డు అమాలి యూనియన్ ఏఐటీయూసీ నాయకులు అన్వర్, మాబాష, షబ్బీర్,

సయ్యద్, సీపీఐ నాయకులు శివ పాల్గొన్నారు.

కొణిదెలలో బండలాగుడు పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - నందికొట్కూరు: మండల పరిధిలోని కొణిదెల గ్రామంలో మంగళవారం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి తిరుణాల సందర్భంగా మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో 4 పండ్ల బండలాగు పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలలో 16 ఎద్దుల జతలు పాల్గొన్నాయి. ఈ పోటీలను నందికొట్కూరు పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, పట్టణ ఎస్ఐ చంద్రశేఖర్లు ప్రారంభించారు. ఎద్దుల జతలు యజమానులు, పట్టణ సిఐ, ఎస్ఐలకు శాలువా కప్పి సన్మానించారు. మొదటి బహుమతి దండు నరసింహులు కొణిదెల నందికొట్కూరు, నంద్యాలకు రూ.40 వేలు, ద్వితీయ బహుమతి డిసిఎస్ఆర్ బుల్స్ అయోధ్య నగర్, ప్రొద్దుటూరు కడప రూ.30 వేలు, తృతీయ బహుమతి అశోక్ దాసరపల్లి, దువ్వూరు, కడవ జిల్లా నిజా.20 వేలు నాలుగో బహుమతి దండు రైడర్స్ డి.శేఖర్ కొణిదెల, నందికొట్కూర్, నంద్యాల రూ.10 వేలు, ఐదవ బహుమతి దండు రైడర్స్, దండు వెంకటేశ్వర్లు కొణిదెల ,నందికొట్కూరు నంద్యాల రూ.8 వేలు ఆరవ బహుమతి బిఎస్ఎస్ రెడ్డి సర్పంచ్ కొత్తూరు, పాణ్యం, నంద్యాల ఎద్దుల జతలకు లకు నగదు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు గ్రామ సర్పంచ్ కొంగర నవీన్ కు శాలువ కప్పి జ్ఞాపికను అందజేశారు. ఆలయ ధర్మకర్త ఎస్.కిరణ్ కుమార్ రైతు సంఘం నాయకులు పోలీస్ రంగస్వామి, బెస్తరాజు, సిద్దయ్య, చాపల మహేష్, కొంగర దావీదు, గనేటి రాజు, కొంగర అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మద్దతు ధర కల్పించండి



విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : వరి, జొన్నపంటలకు సరైన గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్న క్రమంలో, మద్దతు ధర ప్రకటించి అన్నదాతలను ఆదుకోవాలని కోరుతూ నంద్యాల జిల్లా ప్రజా ప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విన్నవించడం జరిగింది. నేడు అసెంబ్లీలో ముఖ్యమంత్రిని, మంత్రులు ఎన్ ఎండీ ఫరూఖ్, బీసీ జనార్ధన్ రెడ్డి, నంద్యాల జిల్లా ఎమ్మెల్యేలు గౌరు చరితా రెడ్డి, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, భూమా అఖిలప్రియ, గిత్త జయసూర్య కలిసి నంద్యాల జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి వివరించారు. ప్రస్తుతం నంద్యాల జిల్లాలో వరి, జొన్న పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ముఖ్యమంత్రి దృష్టికి జిల్లా నాయకులు తీసుకురావడం జరిగింది. ప్రస్తుతం జిల్లాలో క్వింటా జొన్నలకు రూ. 2400 మాత్రమే గిట్టుబాటు ధర చెల్లిస్తున్నారని, కాబట్టి మద్దతు ధరను రూ. 3400 కు పెంచి జొన్న రైతులను ఆదుకోవాలన్నారు. అలాగే ప్రస్తుతం జిల్లాలో క్వింటా వరి పంటకు రూ.1200 మాత్రమే గిట్టుబాటు ధర చెల్లిస్తున్నారని, గిట్టుబాటు ధరను రూ. 1800 కు పెంచి వరి పండించే రైతులను సైతం ఆదుకోవాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. ఈ సందర్భంగా వరి, జొన్న పంటల గిట్టుబాటు ధర పెంపుపై నంద్యాల జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేశారు. వరి, జొన్న పంటకు మద్దతు ధర పెంపుపై మంత్రులు, ఎమ్మెల్యేలు చేసిన ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి సైతం సానుకూలంగా స్పందించడం జరిగింది.

ఈవోను విధుల నుంచి సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు: దేవాలయ ఈఓ వెంకటరమణను విధుల నుంచి సస్పెండ్ చేసి నందికొట్కూరు పట్టణంలోని శ్రీ సుంకులా పరమేశ్వరి దేవాలయం దుకాణం సముదాయలకు బహిరంగ వేలం నిర్వహించాలని టీడీపీ, బిజెపి, భజరంగ్ దళ్, విశ్వాహిందూ పరిషత్ నాయకులు మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కేజీ రహదారిపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సుంకులా పరమేశ్వరి ఆలయం వద్దకు ఆందోళన కారులు భారీఎత్తున చేరుకొని జై శ్రీరామ్, అంటూ నినాదలు చేస్తూ రహదారిపై బైటయించారు. కొద్దిసేపు అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి అక్కడికి చేరుకొని ఆందోళన కారులతో మాట్లాడి ఆందోళన విరామింప జేశారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు మాట్లాడుతూ 2019 నుంచి 2025 వరకు దాదాపు 20 దేవస్థానలలో ఈఓ వెంకటరమణ పాల్పడిన అవినీతి అక్రమాలపై ప్రభుత్వం సీఐడి జరిపించాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని సుంకులమ్మ ఆలయం, ఆంజనేయ స్వామి దేవాలయం పేరు మీదా ఉన్నా బ్యాంకు ఖాతాలో ఉండాల్సిన కోట్ల రూపాయలు ఈఓ వెంకటరమణ మాయం చేశాడన్నారు. రాష్ట్రం లోనే ప్రసిద్ధి చెందిన జూపాడుబంగ్లా మండలంలోని తర్తూరు శ్రీ పాండు రంగస్వామి దేవస్థానం లెక్కలు చూపడం లేదని మండి పడ్డారు. అనంతరం ర్యాలీగా పోలీస్ స్టేషన్కు వెళ్లి ఈఓపై సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నాయకులు భాస్కర్ రెడ్డి, రవి, లింగారెడ్డి, మురళీధర రెడ్డి, విశ్వాహిందూ పరిషత్, భజరంగ్ దళ్ నాయకులు వెంకటేష్, భాను ప్రకాష్ రెడ్డి, కుమార్, బ్రాహ్మయ్య ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

గతంలో ఇల్లు ఇంజూరైన లబ్ధిదారులకు అదనపు నిధులు

విశాలాంధ్ర - పాములపాడు : జిఓ నెంబర్.09 ప్రకారం గతంలో ఇల్లు మంజూరైన బస్మెంట్, రూఫులెవల్, స్టేజస్లో ఉన్న లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి అదనపు అమౌంట్ ఇవ్వడం జరుగుతుందనీ ఎంపీడీవో చంద్రశేఖర్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనల్లో తెలుపుతూ మండలంలోని గతంలో ఇల్లు మంజూరైన లబ్ధిదారులైన ఎస్సీ, బీసీ కులాల చేందిన వారికి రూ.50 వేలు, కులాల వారికి రూ.75 వేలు, చెంచులకు లక్షల రూపాయల చొప్పున అదనపు అమౌంట్ చెలించబడునని, లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోని ఇళ్లను పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతను పాటించండి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : ఇంటిలోని చెత్తను వీధుల్లో వేయకుండా పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పంచాయతీ కార్యదర్శి రాఘవ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని నందిపాడు గ్రామంలో ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకులు శంకర్ రెడ్డి, లోకనాథ్ రెడ్డిలతో కలిసి ఆయా కుటుంబాలకు రెండు రకాల చెత్తబుట్టలను పంపిణీ చేశారు. పరిసరాల పరిశుభ్రతతో స్వచ్ఛ్ ఆంధ్ర ప్రదేశ్కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఇళ్లలోని చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా శుభ్రతను పాటించాలన్నారు. తడి, పొడి చెత్తను వేరువేరుగా రెండు బుట్టలలో వేయాలన్నారు. ప్రతి ఒక్కరూ సహకరిస్తేనే గ్రామం స్వచ్ఛతగా మారుతుందని వారు తెలిపారు.

నలుగురి వ్యక్తులపై దాడి

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణం లోని నాయిబ్రాహ్మణ వీధిలో నివాసం ఉంటున్న మహబూబ్ బాష, బత్తులు బీబీలపై అదే వీధికి చెందిన తాజ్, హుసేన్, తాహీర్లతో పాటు మరికొందరు కలిసి గాయపరచారు. గాయపడ్డ భార్య,భర్తలను చికిత్స నిమిత్తం కేరళ వైద్యశాలకు తీసుకెళ్ళారు.విషయం తెలుసుకున్న గాయపడ్డ వారి కూతురుతో పాటు సమీప బంధువు ఆసుపత్రికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న దాడికి పాల్పడ్డవారు తిరిగి వైద్యశాల

వద్దకు వెళ్ళి బీబత్సం సృష్టించి తిరిగి మరోసారి నలుగురిపై దాడి చేసారు. వైద్యశాల బయట ఉన్న కారుపై కూడా దాడికి పాల్పడ్డారు.అక్కడే ఉన్న పోలీసుల ముందే దాడి జరగడంతో వైద్య చికిత్సలు పొందుతున్న రోగులు భయభ్రాంతులకు గురయ్యారు.ఈ విషయం తెలుసుకున్న ఆళ్ళగడ్డ రూరల్ సిఐ మురళిధర్ రెడ్డి వైద్యశాలకు చేరుకుని గాయపడ్డ వారిని విచారించారు. ఆదివారం రోజు తాజ్ బంధువు తన మోటర్ సైకిల్ను మహబూబ్భాష ఇంటి ముందు నిలిపి ఉంచడంతో తమ ఇంటి ముందు బండి ఉంచుతారా అని, ఇంటిలోని మహిళలు ఆ వ్యక్తిపై దాడి చేయడంతో ఇరువురి మధ్య మనస్పర్థలు పెరిగి ఈ దాడికి పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. ఇరువురు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

రూ.10 వేల ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర - బనగానపల్లె: బనగానపల్లె పట్టణం బీసీ కాలనికి చెందిన పి.వెంకట నారాయణ పట్టణ శివారులోని నంద్యాల రహదారుల గల రౌండ్స్ వద్ద యాక్సిడెంట్ గురైనాడు. మంగళవారం నాడు స్థానిక టిడిపి కార్యాలయంలో బీసీ ఇందిరారెడ్డి వెంకటనారాయణ చికిత్స నిమిత్తం బిసిజెఆర్ వెల్ఫేర్ ట్రస్ట్ తరపున రూ.10 వేల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అఫ్ టైలర్స్ అసోసియేషన్ బాలుడు, వైస్ ప్రెసిడెంట్ ఖాశీం పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి అదనపు నిధుల మంజూరు

విశాలాంధ్ర-అవుకు: ఇంటి నిర్మాణం పూర్తి కావలసి ఉన్న ఇంటి లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసేందుకు అదనపు నిధులను విడుదల చేసినట్లు మండల అభివృద్ధి అధికారి వెంగన్న మంగళవారం తెలిపారు. గతంలో ఒక యూనిట్ కాస్టు రూ.1.80 లక్షలు ఉండగా ఎస్సీ బీసీ లబ్ధిదారులకు అదనంగా రూ.50 వేలు, ఎస్టి లబ్ధిదారులకు రూ.75 వేలు, చెంచు లబ్ధిదారులకు లక్ష రూపాయల అదనపు నిధులను ప్రభుత్వము మంజూరు చేసిందని అన్నారు. ఇంటి నిర్మాణం మొదలుపెట్టి పూర్తికాని ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులకు ఇది వర్తిస్తుందని అన్నారు. ఎస్సీ,ఎస్టీ బీసీ లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాన్నారు.

12నయువత పోరు కార్యక్రమం

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : పట్టణంలోని స్థానిక వైయస్సార్సీపి పార్టీ కార్యాలయం నందు వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో యువత పోరు విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ చంద్రబాబు సర్కార్పై నిరసన గళం అనే పోస్టర్ను మంగళవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మీర్, మండల అధ్యక్షులు రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీన వైసీపీ నిర్వహించే యువత పోరు అనే కార్యక్రమాన్ని నిరుద్యోగులు విద్యార్థుల తల్లిదండ్రులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వైసిపి నాయకులు, మోమిన్ మునీర్ భాష,మైనార్టీ సెల్ అధ్యక్షుడు మోమిన్ ముస్తఫా, స్టూడెంట్ అధ్యక్షుడు దర్గా రియాజ్ బాష, కౌన్సిలర్లు సుల్తాన్, మారుబోతుల విజయ్ కుమార్, కలిముల్లా, రమేష్, బోర్వెల్ రెహమాన్ పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 12, మార్చి 2025

పోలీసులు ప్రజల్లో కలిసిపోవాలి : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-హొళగుంద: జిల్లాలో పోలీసు శాఖ ప్రజల్లో విశ్వాసం కలిగించేలా పనిచేస్తామని జిల్లాలోని పోలీసు అధికారులు ప్రజల్లో కలిసిపోతే ప్రజల కష్టసుఖాలు తెలుస్తాయని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. పోలీస్ స్టేషన్ను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీసు రికార్డులను పరిశీలించారు అలాగే పోలీస్ స్టేషన్, పోలీస్ ఆభరణాన్ని కలియతిరిగి పోలీస్ స్టేషన్లో శుభ్రంగా ఉంచుకోవాలని, నేరాల్లో పట్టుబడిన వాహనాలను వెంటనే డిస్పోజల్ చేయాలని ఎస్ఐ బాల నరసింహులుకు ఆదేశించారు. పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ విక్రాంతపాటి ల్ విలేకరులతో మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు బనాయిస్తున్నామని, తాగిన వారు ఎలాంటి వారైనా సరే తప్పు తప్పేనని స్పష్టం చేశారు. కుప్పగల్లులో జరిగిన రోడ్డు ప్రమాదం కేఎస్ఆర్టిసి డ్రైవర్దే తప్పని రోడ్డు ప్రమాదాల నివారణకు అనేక చర్యలు తీసుకున్నామన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని సైబర్ నేరాలపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. పత్తికొండ జర్నలిస్ట్ సాలురంగుడు పై పెట్టిన కేసును ఎస్పి దృష్టికి తీసుకురాగా

ఏపీయూడబ్ల్యూజే సంఘం జర్నలిస్టుపై పెట్టిన కేసు గురించి తన దృష్టికి తీసుకోవచ్చారని, జర్నలిస్టు మీద కేసు బనాయి ఇస్తారనడం తప్పని, కేసు నమోదు చేసినంత మాత్రాన నేరం కాదన్నారు. కేసు నమోదు చేసి విచారణలో నిజం తేలితే కేసు కడతామని లేకపోతే తొలగిస్తామన్నారు. చట్టపరమైన ఏమి చర్యలు తీసుకోవాలో అలాంటి చర్యలు పోలీస్ శాఖలు తీసుకుంటాయని, ఎవరైనా తప్పుడు కేసులు కడితే అలాంటివి ఉపేక్షించబోమని హెచ్చరించారు. అసాంఘిక కార్యక్రమాలపై గట్టిగా వహించి వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశించారు. జిల్లా ఎస్పీ విక్రాంత పాటిల్ వెంట సీఐ వెంకట చలపతి, ఎస్సై బాల నరసింహులు ఉన్నారు.

మెడికవర్ హాస్పిటల్‌ను తక్షణమే సీజ్ చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: నగరంలోని మెడికవర్ హాస్పిటల్‌ను తక్షణమే సీజ్ చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. సీపీఐ కర్నూలు నగర సమితి ఆధ్వర్యంలో మంగళవారం కొత్త బస్టాండ్ దగ్గర ఉన్న మెడికవర్ హాస్పిటల్ ముందు ధర్నా చేపట్టారు. కార్యక్రమానికి నగర కార్యవర్గ సభ్యులు ఎం.బీసన్న అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సిపిఐ సీనియర్ నాయకులు, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డిలు హాజరయ్యారు. ఈ ధర్నా సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు నగరంలో కార్పొరేట్ ఆసుపత్రులు విపరీతంగా పెరగడంతో ఎవరికి తోచిన విధంగా వారు పేదలను దోచుకుంటున్నారన్నారు. తక్షణమే కార్పొరేట్ హాస్పిటల్స్‌పై ప్రభుత్వ అధికారులు దోపిడిని అరికట్టాలన్నారు. అనేక రోజులుగా మెడికవర్ హాస్పిటల్లో రోగులు ప్రాణాలు పోగొట్టుకుని లక్షల డబ్బులు చెల్లించి శవాలను ఇంటికి తీసుకొని పోయే పరిస్థితి నెలకొందన్నారు. నేడు కర్నూలు నగరంలో ఉన్న మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యంపై, వారి ఆగడాలపై చర్యలు తీసుకోక పోవడం బాధాకరమన్నారు. ఏమాత్రం అనుభవం లేని డాక్టర్లను పెట్టుకొని వైద్యం అందిస్తూ అవసరం ఉన్నా లేకున్నా డాక్టర్లకు టార్గెట్లు ఇచ్చి డబ్బులు వసూలు చేస్తున్నారని, పరీక్షలు అవసరం ఉన్న లేకున్నా పరీక్షలు చేయించాలని వేలకు వేల రూపాయలు పేదల జేబులకు చిల్లులు పెడుతున్న మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్న మెడికవర్ హాస్పిటల్ పైన తక్షణమే చర్యలు తీసుకొని యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి ఇప్పటి దాకా మెడికవర్ హాస్పిటల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.30 లక్షలు మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యంతో ఎక్స్‌గ్రేసియా చెల్లించేటట్లు మెడికల్ అధికారులు, పోలీసు అధికారులు చూడాలన్నారు. పేదలు ఆరోగ్యశ్రీ క్రింద హాస్పిటల్కు వస్తే ఆరోగ్యశ్రీ వర్తిస్తుందని చెబుతూ ఈ ఆపరేషన్‌కి ప్రభుత్వం అంత చెల్లించదని, మీరు కొంత డబ్బును చెల్లించాలంటై వేల రూపాయలు పేదల జీవుల నుండి లాక్కుంటున్న మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యంపై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని సీపీఐగా డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు, నగర కార్యవర్గ సభ్యులు అన్వర్, నాగరాజు, నల్లన్న, డీహెచ్‌పీఎస్ నగర కార్యదర్శి కుమార్ రాజా, రాజీవ్ గృహకల్ప శాఖ కార్యదర్శి రామాంజనేయులు, యువజన సమైక్య నగర అధ్యక్షులు నాగరాజు, మహిళా నాయకులు రబియా, సులోచనమ్మ, అశోకు, ఇర్మియ, మల్లికార్జున, రాముడు తదితరులు పాల్గొన్నారు.

లిఖితపూర్వక బోర్డులు ఏర్పాట చేయాలి

విశాలాంధ్ర - మంత్రాలయం: మంత్రాలయం గ్రామంలో ప్రభుత్వ భూములను రీ సర్వే చేసి, అందులో మఠం కట్టడాలు ఉంటే వాటిని ప్రభుత్వ కట్టడాలుగా గుర్తించాలని, వాటికి ప్రభుత్వ భూమి అని లిఖితపూర్వక బోర్డులను ఏర్పాటు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.వి.భాస్కర్ యాదవ్ కోరారు. రైతుల నుండి తీసుకున్న భూములకు రీ సర్వే చేయించి, ఎంత మంది రైతులు మఠంకు భూములను దానం చేసిన వారికి మఠంలో ఉద్యోగాలు ఇచ్చారన్న విషయాన్ని 40 రోజుల్లోగా తెలపాలని కోరారు. అనంతరం మంత్రాలయం తహాశీల్దార్ రవికి వినతిపత్రం సమర్పించారు. సీపీఐ మండల కార్యదర్శి ఎస్.లక్ష్మన్న నాయక్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎం.రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి టి.థామస్‌లు పాల్గొన్నారు.

మండలంలో ఏపీ రైతు సంఘం సభ్యత్వ

విశాలాంధ్ర - కర్నూలు: నేడు పాలకులు వ్యవసాయమును నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. మంగళవారం కల్లూరు మండలం చిన్నటేకూరులో రైతు సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, ఏపీ రైతు సంఘం కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాసరావులు పాల్గొన్నారు. రైతు సంతోషంగా ఉండాలి అంటే రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. రైతు రుణమాఫీ చేయాలన్నారు. ప్రభుత్వం రైతుల ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పెద్దటేకూరు పుల్లన్న, దొడ్డిపాడు మహమ్మద్ బాష, చిన్నటేకూరు గోపాలు, మహిళలు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్ష 739 గైర్హాజరు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: జిల్లా వ్యాప్తంగా ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 24,729 గాను 23,979 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. 739 మంది గైర్హాజరైనట్లు ఆర్ఐఓ గురువయ్య శెట్టి మంగళవారం తెలిపారు.

అగ్ని ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని దొడ్డిమేకల గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో గడ్డి వాము దగ్ధమైంది. ప్రమాద బాధితుడు ఎంపీటీసీ సభ్యులు మల్లేష్‌కు మంగళవారం వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్‌లు రూ.5 వేల చొప్పున రూ.10 వేల ఆర్థిక సహాయం చేసి, చేయూతగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువుల కోసం కొనుగోలు చేసుకున్న వరిగడ్డి వామి అగ్ని ప్రమాదంలో రైతుకు లక్ష రూపాయల నష్టం జరిగిందన్నారు. అగ్ని ప్రమాద బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పశువులకు పశుగ్రాసం కొనుగోలుకు వ్యవసాయ శాఖ సహకారం అందించాలని కోరారు. వైసీపీ నాయకులు శివరామిరెడ్డి, బ్రహ్మయ్య, నరసన్న, కపటి వీరేష్, ఈరన్న, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలను పెంచాలి

విశాలాంధ్ర-పత్తికొండ: బీసీ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి క్రాంతి నాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా బీసీ హాస్టల్ విద్యార్థులకు వసతి గృహాలలో కనీస సదుపాయాలు కల్పించాలని, మెస్ చార్జీలు రోజుకు 200 రూపాయలు, కాస్మోటిక్ చార్జీలు నెలకు రూ.600 పెంచాలన్నారు. పత్తికొండలో బీసీ బాలికల వసతి గృహం ఏర్పాటు చేయాలని, అద్దె భవనాలలో నడుపుతున్న వసతి గృహాలను ఎత్తివేసి సొంత భవనాల ను నిర్మించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే పోటీ పరీక్షలకు ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల మాదిరిగానే బీసీ విద్యార్థులకు ఫీజులలో సడలింపు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రసాద్, నాయకులు మహమ్మద్, రవి పాల్గొన్నారు.

గెజిటెడ్ సీహెచ్‌ఓగా పదోన్నతి పొందిన చంద్రశేఖర్

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం ఎర్రమఠం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మల్టీ పర్పస్ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌గా గత మూడేళ్ల నుండి బి.చంద్రశేఖర్ విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం ఉదయం విజయవాడ నుండి జూమ్‌లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ విజయవాడ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ఆఫీసర్ పద్మావతి ఆధ్వర్యంలో జరిగిన బదిలీల్లో బి.చంద్రశేఖర్ కర్నూలు జిల్లా హొళగుంద మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గెజిటెడ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా పదోన్నతి పొందారు. గెజిటెడ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్గా పదోన్నతి పొందిన బి.చంద్రశేఖర్‌ను ఎర్రమటం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తోటి ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

పోలీస్ స్టేషన్‌కు చేరిన ప్రశ్నాపత్రాలు

విశాలాంధ్ర-హొళగుంద: పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఈనెల 17 నుండి 31 వరకు జరగనున్న సందర్భంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు పోలీస్టేషన్‌కు మంగళవారం చేరాయి. సెట్-1, సెట్-2 ప్రశ్నాపత్రాలు చేరాయని, పోలీస్ స్టేషన్ లాకర్లో భద్రంగా ఉంచడం జరిగిందని పరీక్ష కస్టోడియన్ కబీర్ సాబ్ తెలిపారు. పరీక్ష రోజున ఆయా విషయాల పరీక్ష పత్రాలను సమక్షంలో తీసుకోవడం జరుగుతుందని, ప్రశ్నాపత్రాలు కర్నూలు నుండి వచ్చినట్లు తెలిపారు.

కాంప్లెక్స్ సమావేశాలు రద్దు చేయాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: పరీక్షా సమయంలో పాఠశాల కాంప్లెక్స్ సమావేశాలు రద్దు చేయాలని ఎస్టీయూ రాష్ట్ర కృపాలకు కన్వీనర్ వీర్ చంద్ర యాదవ్ ఓ ప్రకటన ద్వారా మంగళవారం మీడియాకు తెలిపారు. పాఠశాలల్లో పదవ తరగతి గ్రాండ్ టెస్ట్, పబ్లిక్ పరీక్షల సన్నద్ధత, సరస్వతి పూజలు తదితర బిజీ పరిస్థితుల్లో మార్చి 12న పాఠశాల కాంప్లెక్స్ (క్లస్టర్) సమావేశాల అవసరం ఏముందని ప్రశ్నించారు. తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 12న ఉపాధ్యాయులకు పాఠశాల కాంప్లెక్స్ (క్లస్టర్) సమావేశాలను మధ్యాహ్నం 1 నుండి 5 వరకు నిర్వహించాలని విద్యాశాఖ తెలపడం జరిగిందన్నారు. ప్రస్తుతం పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు గ్రాండ్ టెస్ట్‌లు జరుగుచున్నవి.మార్చి 17 నుండి పబ్లిక్ పరీక్షలు మొదలు కాబోతున్నాయని గుర్తు చేశారు. అదేవిధంగా సరస్వతి పూజలు నిర్వహించబోతున్నారని, రాష్ట్రంలో ఉర్దూ పాఠశాలల్లో ఒకపూట బడులు నిర్వహించ బడుతున్నాయన్నారు.ముస్లిం ఉపాధ్యా యులు రంజాన్ మాసంలో ఉపవాస ప్రార్థనలో ఉన్నారన్నారు. ఆయా క్లస్టర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పబ్లిక్ పరీక్షల నిర్వహణ నిమిత్తం దూర ప్రాంతాల్లోని స్కూళ్లలో చీఫ్, డిపార్ట్మెంటల్ అధికారులుగా నియామకమై వారి పనుల్లో నిమగ్నమైయ్యారాను. కొన్ని క్లస్టర్ కాంప్లెక్స్ పాఠశాలల్లో ఓపెన్ ఇంటర్ పరీక్షలు జరుగుచున్నాయని,ఇటువంటి పరిస్థితుల్లో ఉపాధ్యాయులు 12 వరకు పాఠశాల నిర్వహించి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించి, మధ్యాహ్నం ఒంటిగంటకు ఇతర గ్రామాల్లో ఉన్న స్కూల్ కాంప్లెక్స్‌లకు వెళ్లి పాల్గొనాల్సి వస్తోందన్నారు.

ఆసుపత్రుల ద్వారా రోగులకు మెరుగైన సేవలు అందించాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : క్షేత్ర స్థాయిలో ఆస్పత్రుల ద్వారా రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వైద్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో వైద్య, ఆరోగ్య అంశాలపై వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన జిల్లా అధికారులు, జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా మెడికల్ ఆఫీసర్‌లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్న లక్ష్యంతో పని చేస్తోందని తెలిపారు. వైద్య సేవలు అందుతున్న తీరుపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకుంటోందని, కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి అందిస్తున్న వైద్య సేవలపై ప్రజల నుంచి మంచి ఫీడ్ బ్యాక్ వచ్చిందని, జిల్లాలో అన్ని ఆస్పత్రులలో మంచి వైద్య సేవలందించి, ప్రజల నుండి మన్ననలు పొందాలని కలెక్టర్

వైద్యాధికారులకు సూచించారు. గర్భవతులను వంద శాతం పోర్టల్ లో నమోదు చేసి వారికి సరైన వైద్య సేవలందించి మాతృ మరణాలు జరగకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. నవజాత శిశువులను రిజిస్టర్ నమోదు, వైద్య సేవలు అందించడంలో కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. శిశువుల నమోదు లో ఇండికేటివ్ టార్గెట్ కాకుండా ప్రసవమైన శిశువులు అందరినీ నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై కలెక్టర్ ఆస్పత్రి సూపరింటెండెంట్‌తో ఆరా తీశారు. హాస్పిటల్ డెవలప్మెంట్‌పై చర్చించేందుకు హాస్పిటల్ డెవల ప్మెంట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించాలని కలెక్టర్ ఆస్పత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఎంహెచ్వో శాంతి కళ, ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ చిట్టి నరసమ్మ, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రమణ్యం, అదనపు డిఎంహెచ్ఓ డా.భాస్కర్, డిసిహెచ్ఎస్ మాధవి, జిల్లా మలేరియా అధికారి నూకరాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మి పాఠశాలల పేరును ఉపయోగించుకుంటే చట్ట పరమైన చర్యలు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: నగరంలోని శ్రీ లక్ష్మి పాఠశాల పేరును ఉపయోగించుకుంటే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని శ్రీలక్ష్మి పాఠశాల కరస్పాండెంట్ సర్వేపల్లి స్కూల్ వి.శేషన్న తెలిపారు. మంగళవారం ఎన్.ఆర్.పేటలోని శ్రీలక్ష్మి పాఠశాలలో పాఠశాల డైరెక్టర్ వి.దీక్షిత్, సెక్రటరి కె.వి.అరుణశ్రీలతో కలిసి మంగళవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీలక్ష్మి విద్యా సమాజం, శ్రీ లక్ష్మి విద్యా సంస్థలు జూన్ 1, 24న పూర్తిగా తమకు స్వాధీన పరచడం జరిగిందన్నారు. 2024-25 విద్యా సంవత్సరం నుండి తమ యాజమాన్యం కింద పాఠశాలను నడుపుతున్నామని ఆయన తెలిపారు. శ్రీ లక్ష్మి విద్యా సంస్థల డైరెక్టర్ వి.దీక్షిత్, కరస్పాండెంట్ వి.శేషన్న, సెక్రటరి కె.వి.అరుణశ్రీలకు మాత్రమే ఈ పాఠశాలలపై, సొసైటీలపైన సర్వహక్కులు కలవన్నారు. క్రీడో - ద స్కూల్ యాజమాన్యం తమ శ్రీ లక్ష్మి పాఠశాలల పేర్లను అనైతికంగా వాడుకుంటున్నారన్నారు. సోషల్ మీడియాలలో శ్రీ లక్ష్మి క్రెడో ద స్కూల్, ఏ యూనిట్ ఆఫ్ శ్రీ లక్ష్మి స్కూల్ పేరుతో అడ్మిషన్ల కోసం పోస్టులు పెడుతున్నారు. శ్రీ లక్ష్మి క్రెడో ద స్కూల్ అనే పేరు పైన ఏ యూనిట్ ఆఫ్ శ్రీ లక్ష్మి స్కూల్స్ పేరుతో గాని ఎలాంటి గవర్నమెంట్ గుర్తింపు లేదన్నారు. ఇది పూర్తిగా అనైతికం, చట్టరీత్యా

నేరమన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, కర్నూలు నగర ప్రజలు తప్పుడు ప్రచారాలకు మోసపోవద్దని ఆయన సూచించారు.

పంట పొలాలను కాపాడాలి : సీపీఐ

విశాలాంధ్ర-పత్తికొండ: హంద్రీనీవా ప్రధాన కాలువ కింద సాగుచేసిన పంట పొలాలను కాపాడాలని సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి బి.సురేంద్ర కుమార్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ, ఏపీ రైతు సంఘం ప్రతినిధి బృందం ఆర్డీవో కార్యాలయంలో సూపరింటెండ్ సుదర్శన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్, రబీ సీజన్ లో రైతులు సాగు చేసిన పంటలు అతివృష్టి, అనావృష్టి వలన తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా నీళ్లు పారుతున్నాయన్న ఆశతో రైతులు దాదాపు 27 వేల ఎకరాలలో వివిధ రకాల పంటలు సాగు చేశారని, హంద్రీనీవా అధికారులు మార్చి 15 నాటికి కాలువకు నీళ్లు బంద్ చేస్తామని ప్రకటించడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. పంట చేతికి రావాలంటే ఏప్రిల్ 15 వరకు హంద్రీనీవా కాలువకు నీళ్లు వదిలి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తుగ్గలి మండల కార్యదర్శి సుల్తాన్, జిల్లా సమితి సభ్యులు గురుదాస్, తిమ్మయ్య, ప్రజా సంఘాల నాయకులు పెద్దయ్య, నాగిరెడ్డి, హనుమంతు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

చెత్త బుట్టలు పంపిణీ

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని చిన్నతుంబలం గ్రామంలో గ్రామ సర్పంచ్ మాల బసమ్మ ఆధ్వర్యంలో మంగళవారం చెత్త నుంచి సంపద కార్యక్రమంలో భాగంగా ఈఓఆర్డి జయరాముడు, పంచాయతీ కార్యదర్శి దస్తగిరి, టిడిపి నాయకులు శివ, వీరేష్ గౌడ్, సిద్ధప్ప దని, నరసప్ప, సాగునీటి సంఘం అధ్యక్షులు చాకలి నారాయణ లు చెత్త బుట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇళ్లలోని పొడి చెత్త, తడిచెత్తను వేరు చేసి రెండు బుట్టలలో వేయాలన్నారు. చెత్త బండి ఇంటి వద్దకు వచ్చినప్పుడు పొడి చెత్త, తడిచెత్తను పారిశుధ్య కార్మికులకు అందజేయాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కోరారు. టీడీపీ నాయకులు నరసింహులు, నాగప్ప, నాగరాజు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కేసు నమోదు చేయడంలో పోలీసుల నిర్లక్ష్యం తగదు

విశాలాంధ్ర - పెద్దకడబూరు: దళిత మహిళను అత్యాచార యత్నం చేస్తే కేసు నమోదు చేయడంలో పోలీసుల నిర్లక్ష్యం వహిస్తున్నారని తక్షణమే కేసు నమోదు చేయాలంటూ మంగళవారం జైభీమ్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక పోలీసు స్టేషన్ ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జైభీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపకులు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ మండల పరిధిలోని మేకడోన గ్రామంలో దళిత మహిళ ఈ నెల 7న రైతు నరసప్ప గౌడ్ పొలానికి మిరప పంట కోయడానికి వెళ్లిందని తెలిపారు. మధ్యాహ్న సమయంలో దాహం వేస్తే నీళ్లు తాగడానికి పక్కన ఉన్న ట్యాంకు దగ్గరకు వెళ్లిందన్నారు. నీళ్లు తాగి తిరిగి పని దగ్గరకు వస్తుండగా, ట్యాంకు పక్కన మాటు వేసుకున్న అదే గ్రామానికి చెందిన వడ్ల మాబు కుమారుడు వడ్ల నజీర్ చెయ్యి పట్టుకుని తాకరాని చోట తాకుతూ చీరలాగి బలవంతంగా అత్యాచారయం చేయడానికి ప్రయత్నం చేస్తుండగా బాధితురాలు బిగ్గరగా కేకలు వేయడంతో పొలం యజమాని నరసప్ప గౌడ్, భార్య లక్ష్మి పరుగెత్తుకుని వచ్చి వడ్ల నజీర్‌ను పట్టుకోవడానికి ప్రయత్నస్తే తప్పించుకుని పారిపోయాడన్నారు. ఈ విషయంపై బాధితురాలు అదే రోజు ఫిర్యాదు చేస్తే ఎస్ఐ నిరంజన్ రెడ్డి, కోసిగి సీఐ మంజునాథ్‌లు కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. దీంతో బాధితులను తీసుకుని ఎఫ్ఐఆర్ చేసేంతవరకు నిరసన విరమించేది లేదని స్టేషన్ ఎదుట నిరసనకు దిగారు. దీంతో చేసేదేమి లేక పోలీసులు ఎఫ్ఐఆర్ ను నమోదు చేశారు. జిల్లాలో దళిత, గిరిజనులపై హత్యలు, దాడులు, మానబంగాలు జరుగుతుంటే బాధితులు స్టేషన్ కు వస్తే పోలీసులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తూ ముద్దాయిలకు సహాయపడడం మానుకోవాలన్నారు. ఇలాంటి సంఘటనల పట్ల జిల్లా ఎస్పీ తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో జైభీమ్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జైభీమ్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంచోది ఆదాము మాదిగ, ఉపాధ్యక్షులు మంచోది బుజ్జప్ప మాదిగ, నాయకులు ఆనంద్, సిమోను, ప్రభాకర్, ఆనోకు, అనిల్, సైమన్, దినకర్, అంజినయ్య, మేకడోన గ్రామ నాయకులు అయ్యప్ప, మల్లేష్, రంగప్ప తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణకు జెండర్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు

విశాలాంధ్ర - నందవరం: మహిళలకు రక్షణగా కల్పించేందుకు వెలుగు ద్వారా నందవరంలో జనరల్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ వైపి రమణ రెడ్డి అన్నారు. మంగళవారం అయన నందవరంలో పర్యటించారు. ముందుగా నూతనంగా నిర్మించి, ఉపయోగలో లేని వెలుగు కార్యాలయాన్ని పరిశీలించి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలపై లింగ వివక్ష, గృహ హింస, మహిళలపై హత్యలు ఎక్కువ అయ్యాయని, వాటిని అరికంటెందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోడుమూరు, నందవరం మండలాల్లో జనరల్ రీసెర్చ్ సెంటర్లను ఏర్పాటు చేసి, వారికీ చట్ట పరమైన సహాయం అందించండమే లక్ష్యమన్నారు. సెంటర్‌కు రూ.5లక్షలు ఫండింగ్ ఇవ్వడం జరిగిందని, వాటితో పాటు వెలుగు గ్రూపుల్లోని ఇద్దరు మహిళలను

నియమించి, 3ఏళ్ల పాటు మహిళల్లో చైతన్యం తీసుకురావడంతో, వారికీ రక్షణ కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం కార్యాలయంలోని రికార్డులు పరిశీలించి, వెలుగు సిబ్బంది మహిళలకు అందు బాటులో ఉండి, వారికి సకా లంలో రుణాలు అందించి, మహిళల అభివృద్ధికీ కృషి చేయాలన్నారు. ఆరేళ్ల కింద నిర్మించిన వెలుగు కార్యాలయం ఇంకా ప్రారంభనికి నోచుకోలేదన్నారు. దానికి కావల్సిన నిధులు గురించి ఎంపిడిఓ పుల్లయ్య, పిఆర్ ఎఇ నరసింహులుతో ఫోన్లో మాట్లాడారు. నిధులు వచ్చిన వెంటనే కార్యాలయాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఎసి, ఎపియం రాఘవేంద్ర, సిసిలు ముక్కన్న, మల్లేష్, భీమేష్, చెన్నమ్మ, వసుందర, నాగవేణి పాల్గొన్నారు.

కర్నూలు అన్యువల్ డేకు ఆహ్వానం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: హైకోర్టు నందు కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.కృష్ణ మూర్తి, బిఎస్ రవికాంత్ ప్రసాద్, హైకోర్టు బెంచ్ సాధన సమితి కన్వీనర్ కె.కపిలేశ్వరయ్యలు హైకోర్టు జడ్జీలను కర్నూలు బార్ అసోసియేషన్ అన్యువల్ డేకు ఆహ్వానించారు. కర్నూలు నుంచి అమరావతికి వెళ్లి వారికి ఇన్విటేషన్ కార్డును వారు అందజేశారు. 22న జరిగే కర్నూలు బార్ అసోసియేషన్ అన్యువల్ డేకు రావాలని మర్యాద పూర్వకంగా హైకోర్టు జడ్జీలను జస్టిస్ బిఎస్ భాను మతి, జస్టిస్ కె.శ్రీని వాస్ రెడ్డి, ఎన్.మమత, జస్టిస్ ఎ.హరిహరనాథ్ శర్మలను ఆహ్వానించారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-పత్తికొండ: సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అర్బన్ సీఐ జయన్న సూచించారు. మంగళవారం పట్టణంలోని శాంతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాను వేదికగా చేసుకుని సైబర్ నేరగాళ్లు స్టాక్ మార్కెట్, ఆన్లైన్ పెట్టుబడులు పెడితే అధిక లాభాలను పొందవచ్చని ఆశ చూపించి, తమ ఖాతాలో డబ్బులను కాజేస్తారన్నారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ సైబర్ నేరాలకు మోసపోయినట్లయితే తక్షణమే 1930కు కాల్ చేయాలన్నారు.

యువత పోరును జయప్రదం చేయండి

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: వైసీపీ ప్రవేశపెట్టిన యువత పోరు అనే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన క్రిష్ణగిరిలో ఆయన వైసిపి కార్యకర్తలతో కలిసి యువత పోరు పాంప్లెట్ ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం యువతకు నిరుద్యోగ భృతి 3వేలుఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని ఇంతవరకు అమలు చేయలేదని ఆయన అన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ పూర్తి స్థాయిలో ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చలేదు విద్యార్థుల చదువులు ఏడాది చివరి దశలో ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వైకాపా పార్టీ ప్రతి జిల్లా కేంద్రంలో యువత పోరు కార్యక్రమాన్ని చేపట్టాలని అధిష్టానం మేరకు నేడు జరగబోయే యువత పోరు కార్యక్రమానికి మండలం నుండి అత్యధికంగా యువత పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జయరాంరెడ్డి, మాధవరావు, సురేష్, శ్రీనాథ్ రెడ్డి, హుస్సేన్ సాహెబ్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఎత్తుగా పైప్‌లైన్ ఏర్పాటు..

విశాలాంధ్ర - హొళగుంద: హొళగుంద జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు తాగు నీరు అందించే మంచి నీటి పైప్ లైన్ డ్రైనేజీలో ఉండంటూ విశాలాంధ్ర పత్రికలు ఈ నెల 9న ప్రచురించిన వార్తకు అధికారులు స్పందించారు. డ్రైనేజీలో ఉన్న పైప్ లైన్ తొలగించి, ఎత్తుగా పైప్ లైన్ ఏర్పాటు చేసి ట్యాంక్‌లోకి నీటిని సరఫరా చేశారు. డ్రైనేజీలో కలుషిత నీటిని సరఫరా కాకుండా అధికారులు మంచినీటి పైప్ లైన్‌ను ఎత్తుగా ఏర్పాటు చేయడంతో విద్యార్థులకు మంచినీరు అందుతున్నాయి. డ్రైనేజీలో మంచినీటి పైపులైన్ వార్తలు ప్రచురించి, అధికారులకు మేల్కొల్పిన విశాలాంధ్ర పత్రికకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించి, పైప్‌లైన్ మరమ్మతు చేసి, డ్రైనేజీలో పూడికను తొలగించిన అధికారులకు అభినందించారు.

రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు

విశాలాంధ్ర - సి.బెళగల్: సబ్సిడీ ద్వారా రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పనులు అందజేస్తామని, మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ అన్నారు. మండల వ్యవసాయ కార్యాలయము నందు మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులతో నిర్వహించారు. ఈ కార్య క్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను రైతులకు 50శాతం సబ్సిడీ ద్వారా ట్రాక్టర్ సంబంధించిన వ్యవసాయ యాంత్రికరణ పనిముట్లు, తైవాన్ స్ప్రేయర్లు 50శాతం సబ్సిడీలో ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యవసాయ సిబ్బంది, విఏఏలు ఆసిఫ్, ప్రవీణ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 12, మార్చి 2025

వేణుగోపాల స్వామి అలంకారంలో ప్రహ్లాద వరదుడు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన ఎగువ అహోబిలంలో జ్వాల నరసింహస్వామి, చెంచులక్ష్మి అమ్మవార్ల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అహోబిలం 46వ పీఠాధిపతి సమక్షంలో అహోబిలం మఠం జనరల్ మేనేజర్ మురళీధరన్, జాబితా సలహా సభ్యులు వైకుంఠం, మనియార్, అడ్మినిస్ట్రేషన్ అధికారి సుదర్శన్‌ల ఆధ్వర్యంలో కల్యాణోత్సవం జరిగింది. ఈ సందర్భంగా జ్వాల నరసింహ స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్లకు ఉదయాన్నే అభిషేకం నిర్వహించారు. సాయంత్రం ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పల్లకిలో కొలువుంచి అర్చకులు ఎదుర్కోల కార్యక్రమం నిర్వహించారు. అర్చకులు స్వామి, అమ్మవార్ల పూల మాలలను తలపై ఉంచుకొని నృత్యం చేసిన తీరు చూపరులను ఆకట్టుకుంది. అనంతరం ఊరేగింపుగా కళ్యాణ మండపం వద్దకు తీసుకొని రాగా స్వామి, అమ్మవార్లకు ఆలయ ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాలాచార్యులు, అర్చక బృందం పీఠాధిపతి స్వామి ఆధ్వర్యంలో కళ్యాణం తంతు గావించారు. వేలాది మంది తిలకిస్తుండగా మాంగల్య ధారణ తంతు జరిగింది. అనంతరం స్వామి అమ్మవార్ల పాదాల చెంతన అర్చ కులు ముత్యాల తలంబ్రాలు పోశారు.

దిగువ అహోబిలంలో: దిగువ అహోబిలంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా ఏడవ రోజైన మంగళవారం ఉత్సవమూర్తి ప్రహ్లాద వరద స్వామిని వేణుగోపాలస్వామి అలంకారంలో అలంకరించారు. అలాగే శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం వేణుగోపాల స్వామి అలంకారంలో ఉన్న ప్రహ్లాద వరద స్వామికి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ మాడ వీధుల గుండా ఊరేగింపుగా మఠం వద్దకు తీసుకొని వచ్చారు. మఠం వద్ద 46వ పీఠాధిపతి శ్రీవన్ శ్రీ శఠగోప రంగనాథ యతేంద్ర మహాదేశికన్ స్వామి ఉత్సవ మూర్తులకు మహా మంగళ హారతి సమర్పించి పూజలు నిర్వహించారు.

రెండు లక్షల మందితో మే 31న సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన తొమ్మిదో వార్షికోత్సవం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రెండు లక్షల మందితో మే 31న సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన 9వ వార్షికోత్సవం నిర్వహిస్తామని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి పేర్కొన్నారు. రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో పట్నం రాముడు అధ్యక్షతన కార్యాచరణ సమావేశం రామకృష్ణ డిగ్రీ కళాశాలలో జరిగింది. రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ మాట్లాడుతూ సిద్దేశ్వరం అలుగు తొమ్మిదో వార్షికోత్సవాన్ని మే 31న ఘనంగా నిర్వహించుకుంటూ, కృష్ణా నది యాజమాన్య బోర్డు కార్యాలయం కర్నూల్ లో ఏర్పాటు, సుమారు వెయ్యి కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి పనులు చేపడితే రాయలసీమలో సుమారు నాలుగున్నర లక్ష ఎకరాల ఆయకట్టు వచ్చే ఖరీఫ్ సీజన్‌కు స్థిరీకరణకు చేసే అవకాశాన్ని చేపట్టాలన్నారు. ప్రాంతీయ పరిశోధనా స్థానం నుండి కలెక్టరేట్ కార్యాలయం తక్షణమే తొలగింపు తదితర రాయలసీమ అభివృద్ధికి చేపట్టాల్సిన వివిధ అంశాలపై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే దిశగా కార్యాచరణ చేపట్టాల్సిన ఆవశ్యకతను ప్రతినిధులకు ఆయన వివరించారు. రాయలసీమ అభివృద్ధికి సంబంధించిన వివిధ రంగాలలో విద్యా, వైద్య, ఆరోగ్య, వ్యవసాయ, సాగునీటి, ఉద్యోగ రంగాలలో జరుగుతున్న వివక్షపై ప్రజలను చైతన్యవంతం చేసే దిశగా చేపట్టాల్సిన కార్యాచరణపై ఒక స్పష్టమైన కార్యాచరణను ప్రతినిధుల ముందు ఆయన ఉంచారు. రాయలసీమ పట్ల పాలకుల నిర్లక్ష్య వైఖరిని తొలగించే దిశగా రెండు లక్షల మంది స్వచ్ఛందంగా సిద్దేశ్వరం అలుగు తొమ్మిదో వార్షికోత్సవంలో పాల్గొనేదిశగా చేపట్టే కార్యాచరణను విజయవంతం చేయాలని బొజ్జా పిలుపునిచ్చారు. గజ్జల రవీందర్ రెడ్డి, వివిధ మండల ప్రతినిదులతో పాటు, వైన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెమట, వేడి వలన జుట్టు రాలే సమస్యకు పరిష్కారంగా ఆయుర్వేద హెయిర్ ఆయిల్

విశాలాంధ్ర - కర్నూలు: చెమట, వేడి వలన జుట్టు రాలేసమస్యకు పరిష్కారంగా ఆయుర్వేద హెయిర్ ఆయిల్ నిలుస్తుందని చీఫ్ ఆర్ అండ్ డీ ఆఫీసర్ డాక్టర్ శిల్పవోరా తెలిపారు. శతాబ్దాలుగా ప్రభావవంతంగా నిరూపించబడిన నివారణల సంపదను ఆయుర్వేదం అందిస్తుందన్నారు. మారికో, ఆయుర్వేదంలోని ప్రాచీన శాస్త్రీయంగా సమర్థితమైన నూనె తయారీ ప్రక్రియ అందుబాటులో ఉందన్నారు. ఇది ప్రత్యేకంగాజుట్టు రాలడాన్ని తగ్గించడంలో ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలోకీలక పాత్ర పోషిస్తుందన్నారు. భృంగ రాజ్, ఆమ్లా, బ్రాహ్మి, వేప వంటి 25 ఆయుర్వేద మూలికల సమృద్ధమైన మిశ్రమాన్ని, కొబ్బరి ఆధారితజుట్టు నూనెతో కలిపి, తీవ్రమైన పోషణను అందించేలా రూపొందించబడిందన్నారు. ఈ శక్తివంతమైన పదార్థాలుజుట్టు మూలాలను బలపరిచి, రక్త ప్రసరణను మెరుగుపరిచి, విచ్ఛిన్నతను తగ్గించి, సహజంగాజుట్టు మందాన్ని పెంచడంలో సహాయపడతాయన్నారు. ఈ పద్ధతి మూలికల ముఖ్యమైన పోషకాలను సంరక్షిస్తుంది, వేసవి-ప్రేరిత జుట్టు రాలడాన్ని పరిష్కరించడంలో నూనెను మరింత ప్రభావవంతంగా చేస్తుందన్నారు.

మల్లాపురంలో ఘనంగా సుంకులమ్మ జాతర

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: మండల పరిధిలోని గుండ్ల మల్లాపురం గ్రామంలో ఘనంగా సుంకులమ్మ జాతర మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో పోతులను ఊరేగించి సుంకులమ్మ గుడి ముందు అమ్మవారికి బలి అర్పించారు. అనంతరం ప్రతి ఇంటి నుండి బోనలకుండలతో ఊరేగింపుగా వచ్చి పొట్టేలను బలి అర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో జాతర సందర్భంగా ప్రజలు, భక్తులు బంధుమిత్రులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సందడితో జాతరలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కుబడులు తెలుసుకున్నారు. గ్రామమంతా ప్రజలతో భక్తులతో కలకలలాడి పోయింది. వీధుల వెంట గాజులంగల్లు, రంగురంగుల తోరణాలు చిన్న, చిన్న లైటింగ్‌తో గ్రామమంతా కాంతివంతంగా వెలిగిపోయింది. సుంకులమ్మ అమ్మవారికి చల్లదనం చేస్తే ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉంటారని పాడిపంటలు సమృద్ధిగా వస్తాయని నమ్మకంతో సుంకులమ్మ జాతర నిర్వహించామని గ్రామ పెద్దలు తెలిపారు.

రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : రైతులు పంట వేసే ముందు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకొని వాటి ఫలితాలకు అనుగుణంగా ఎరువులను వాడాలని మండల వ్యవసాయ అధికారి డి.విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మండలంలోని ఆత్మకూరు రైతు సేవా కేంద్రం నందు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.రబీ సీజన్లో పంటలు సాగుచేసిన రైతులందరూ తమ గ్రామాలలోని రైతుసేవ కేంద్రాలలో రైతులు రబీ సీజన్లో వేసిన పంటల ముసాయిదా జాబితా రైతు సేవ కేంద్రంలో అతికించడం జరిగిందన్నారు. వాటిలో ఏవైనా తప్పులు ఉంటే మీ స్థానిక రైతు సేవ కేంద్రంలో వెళ్లి సరి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్ర హేమలత, పట్టు పరిశ్రమ శాఖ అధికారి అరుణ, వ్యవసాయ విస్తరణ అధికారి జి.లతమ్మ, ఎంపీ ఈవోలు మూర్తుజావలి, రవి గౌడ్, కౌలు రైతు సంఘం అధ్యక్షులు తపాలా అశ్రఫ్ అలీ పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులు వాడండి

విశాలాంధ్ర - వెలుగోడు: మండలంలోని మోత్కూరు, మాధవరం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. స్థానిక రైతులతో కలిసి పొలాలను పరిశీలించిన అనంతరం గ్రామంలోని ప్రజలతో స్థానిక గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రైతులు పంటలు వేసుకుని మొదలు పంట నూర్పుడి చేసేంతవరకు ఎప్పటికప్పుడు స్థానిక వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు తీసుకొని అధిక దిగుబడులు సాధించేందుకు అవకాశం ఉంటుందని, సుస్థిర వ్యవసాయం మరియు వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రైతులు రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు యాగంటిపల్లి కెవికె టిఏ ధనరాజ్,వ్యవసాయ విస్తరణ సిబ్బంది సుధారాణి అంజిత్ కుమార్ రెడ్డి నాగలింగం పలువురు రైతులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించండి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని కంబదహాల్ గ్రామంలో తాగునీటి సమస్య తీర్చాలని రాయలసీమ అభ్యుదయ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖాజా, కృష్ణ మాట్లాడుతూ మండల పరిధిలోని కంబదహాల్ గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, వేసవి సమీపించడంతో ఉన్న బోర్లు భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోర్లు పూర్తిగా ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఎంపీడీవో, ఈఓఆర్డి, పంచాయతీ కార్యదర్శులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని వారు తెలిపారు. ముఖ్యంగా గ్రామంలో ఉన్న కొన్ని ఉప్పు నీటి బోర్ల దగ్గర మినీ ట్యాంకులు ఏర్పాటు చేసి నీటి వృధాను అరికట్టి గ్రామంలో కొత్త బోర్లు వేయించి గ్రామ ప్రజల దాహార్తిని తీర్చాలని వారు కోరారు.

విలేఖరిపై నమోదైన కేసు కొట్టివేత

విశాలాంధ్ర - బనగానపల్లె: విలేఖరిగా పని చేస్తున్న చంద్రాయుదుపై 2023 లో రాజకీయ కక్షతో బనగానపల్లె పోలీష్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని అడ్వకేట్ జేమ్స్ తెలిపారు. ఈ నెల 8న నిజానిజాలు పరిశీలించిన బనగానపల్లె న్యాయస్థానం విలేఖరి చంద్రాయుడుపై నమోదు అయినా కేసు, తప్పుడు కేసు అని నిర్ధారించి కొట్టివేసినట్లు అడ్వకేట్ జేమ్స్ వెల్లడించారు.

సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: అన్ని కులాలు, మతాలను గౌరవించుకుంటూ సోదర భావంతో మెలుగుతూ నంద్యాల పట్టణం, జిల్లాలో ప్రశాంత వాతావరణం ఉందని, వాటిని ఎన్డిఏ ప్రభుత్వంలో భాగమున్న వారు బాధ్యతగా ఉమ్మడి ప్రభుత్వం భవిష్యత్‌లో రాష్ట్ర, దేశాభివృద్ధికి పాటు పడేలా సహకరించాలని, సమస్యను చట్ట పరిధిలో పరిష్కరించుకోవాలని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఓ ప్రకటనలో కోరారు. పట్టణంలో నిన్న కొందరు తమకు అన్యాయం జరిగిందని నిరసన తెలిపారన్నారు. తమ హక్కులను కాపాడుకునేందుకు నిరసన తెలిపే హక్కు ఉందని, అయితే ఇతర మతస్థులను కించపరరుస్తూ, రెచ్చగొట్టే ప్రసంగాలు సమాజానికి, నంద్యాల ప్రజానికానికి మంచిది కాదని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. ఇతర మతస్థులను కించపరుస్తూ, రెచ్చగొట్టడాన్ని అంగీకరించనన్నారు. నంద్యాలలో ఇటీవల జరిగిన నిరసన ర్యాలీ, వాటిలోని రెచ్చగొట్టే ప్రసంగాలను టీడీపీ, జనసేన, బీజేపీ అధిష్టానాల దృష్టికి ఎంపీగా తాను తీసుకెళ్లుతానన్నారు. ప్రభుత్వపరంగా చట్టం తన పని తాను చేసుకుపోతుందని, భవిష్యత్ లో కూడా నంద్యాల ప్రజల మధ్య ఉన్న మంచి వాతావరణం, అన్ని మతాల పెద్దలను, మత, కుల సంఘాలను కాపాడాలని, మత సామరస్యం అందరి బాధ్యత అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎన్ఎండీ ఫిరోజ్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : పట్టణంలోని 38వ వార్డు నందమూరి నగర్ నందుగల మసీద్-ఏ-హఫ్ఫ మసీదులో టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసం ఉన్న ముస్లింల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని, ఆ అల్లా దీవెనలు అందరిపై ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తాటికొండ బుగ్గ రాముడు, దేరెడ్డి శివనాగిరెడ్డి, ముర్తుజావలి, మరాఠీ సూరి, కామిని మల్లికార్జున, ఉప్పరి సురేష్ కుమార్, బద్రిశెట్టి రవి, ఇసుక చాంద్, భాస్కర్, ఖాజా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

విశాలాంధ్ర - హొళగుంద: జిల్లా పరిషత్ హై స్కూల్లో ఈ నెల 17 నుండి 31 వరకు జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని ఎంఈఓ-1 సత్యనారాయణ తెలిపారు. ఎమ్మార్సీ భవనంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో పరీక్షలు రాయడానికి హెబ్బ టం జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి 115 మంది, ఎల్లార్తి జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి 18 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని అన్నారు. గజ్జహల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి 50 మంది, సులువాయి జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి 30 మంది, కేజీబీవీ పాఠశాల నుండి 33 మంది, హొళగుంద జిల్లా పరిషత్ హై స్కూల్‌లో చదివే కన్నడ మీడియం 56 మంది విద్యార్థులు, ఉర్దూలో 11 మంది విద్యార్థులు, ఇంగ్లీష్ మీడియంలో 216 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలి పారు. కేజీబీవీ, ప్రభుత్వ జూనియర్ కాలేజ్, హెూల గుంద జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏ, బీ సెంటర్లో 789 రెగ్యులర్, ప్రైవేట్విద్యార్థులు పరీక్షలకు హాజరుతారని, పదో పరీక్షల్లో విద్యార్థులకు తాగునీరు, విద్యుత్, విద్యుత్ ఫ్యాన్లు, మరుగుదొడ్లు, మూత్రశాలల ఏర్పాట్లు చేశామని తెలిపారు. జంబ్లింగ్ పద్ధతిలో పరీక్షలు జరుగుతాయని, పరీక్షలు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:45 గంటల వరకు జరుగుతాయన్నారు. ఎంఈఓ-2 జగన్నాథం పాల్గొన్నారు.

శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ

విశాలాంధ్ర - వెలుగోడు: మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గత నెల 4వ తేదీ నుండి 6వ తేదీ వరకు స్కిల్ డెవలప్మెంట్ నందు శిక్షణ పొందిన 40 మంది మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఆర్డిఏ వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి పాల్గొనడం జరిగినది. శిక్షణ తీసుకున్న 40 మందికి ఏదో ఒక ఆర్థిక ఆదాయ అభివృద్ధి పథకం వారికి అనుగుణంగా చేయడానికి కావలసిన సహకారం అందిస్తామని బ్యాంకు నుంచి రుణాలు వచ్చే విధంగా చేస్తామని చెప్పడం జరిగింది. అంతేకాకుండా ప్రతి మహిళ అదనంగా ప్రతి కుటుంబంలో వారికి అనుగుణంగా ఆదాయ అభివృద్ధి కార్యక్రమం ఏర్పాటు చేసుకోవాలని భవిష్యత్తులో వాటికి అవసరమైన ఎటువంటి శిక్షణలైనా కూడా మండల సమాఖ్య ద్వారా ఇప్పిస్తామని చెప్పడం జరిగినది, అదేవిధంగా అన్ని బ్యాంకుల నుండి పిఎంఈజిపి, పిఎంఎఫ్ఎంఈ పథకం ద్వారా మన మండలం నుండి ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని వాటికి అవసరమైన ఆర్థిక వనరులు సమకూర్చడానికి పూర్తి సహకారం అందిస్తామని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమానికి బ్యాంకులకు సంబంధించి ఎల్‌డిఎం రవీంద్ర బాబు మరియు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఈడీ శ్రీకాంత్ రెడ్డి, వెలుగోడు కెనరా బ్యాంకు మేనేజర్ సూర్యదేవార నాయక్, అదేవిధంగా నంద్యాల క్లస్టర్ ఏరియా కోఆర్డినేటర్ పుల్లయ్య, జిల్లా స్థాయిలో జీవనోపాధి కార్యక్రమం డిపిఎం బాబురావు, కెనరా బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ ప్రవల్లిక, వెలుగు సీసీలు, జాబ్ కో - ఆర్డినేటర్ నాగరాజు, నూర్, వెంకటరమణ పాల్గొనడం జరిగినది.

రాజ్యాంగంపట్ల యువత ఆసక్తి కలిగి ఉండాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : యూత్ పార్లమెంటులో పాల్గొనడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థలతోపాటు రాజ్యాంగానికి సంబంధించిన విషయాల పట్ల యువతకు అవగాన కలుగుతుందని రాయలసీమ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ ఆచార్య వి.వెంకట బసవరావు అభిప్రాయపడ్డారు. భారత ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖతోపాటు, రాయలసీమ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం, సుంకేసుల రోడ్డులోని సెయింట్ జోసఫ్ కాలేజీల సంయుక్త నిర్వహణలో జరిగే వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమ రిజిస్ట్రేషన్లకు సంబంధించిన పోస్టర్ను వైసాఛాన్సర్ విడుదలచేశారు. వికసిత భారతంకోసం ఒకేదేశం ఒకే ఎన్నికలు అనే అంశం మీద జరిగే ఈ యూత్ -పార్లమెంట్లో పాల్గొనడానికి 18 నుండి 25 ఏళ్లలోపు వయసుగల యువతీ యువకులు అర్హులన్నారు. వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎన్‌టికె నాయక్, రిజిస్ట్రార్ డాక్టర్ బి.విజయ్ కుమార్ నాయుడుతో పాటు వర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.నాగరాజు, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ కె.వెంకటరత్నం, డాక్టర్ బి.విజయుడు, డాక్టర్ నాగచంద్రుడు, శివప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

రైతులు పంట మార్పిడి చేసుకోవాలి

విశాలాంధ్ర - చాగలమర్రి: మొక్కజొన్న అధికంగా సాగు చేస్తున్న రైతులు పంట మార్పిడి చేసుకోవాలని లేనిచో దిగుబడులు తగ్గే అవకాశం ఉందని ఆళ్ళగడ్డ డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు రామ్మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని నేలంపాడు, పెద్దబోధనం గ్రామాలలో ఏఓ రంగనేతాజీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పొలంపిలుస్తోంది కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కజొన్న పంట అధిక పోషకాలు నేల నుండి గ్రహిస్తున్నందున మినుము, పెసర, కంది వంటి పంటలతో పంట మార్పిడి చేసుకోవడం మంచిదని తెలిపారు. ఈ పంట నమోదు గడువు పూర్తి అయినందున నమోదు చేసుకున్న రైతులు తమ వివరాలు సరిచూసుకోవాలని, ఏవైన తప్పులు ఉన్నచో సంబంధిత రైతు సేవా కేంద్రాలలో ఈ నెల 14 లోపు సరిదిద్దుకోవాలని తెలిపారు. పొలం కలిగిన ప్రతి రైతు ప్రభుత్వ పథకాలు పొందాలంటే రైతు విశిష్ట సంఖ్య తప్పనిసరి అని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మహిమాన్వితులు చలువప్ప, ఉచ్చీరప్ప

- 13వ తేదీన రథోత్సవం
- 14న మహా నివేదన, మహా మంగళహారతి
- 15న వసంతోత్సవం
- మేడలేని ఊరుగా పెద్దహొతూరు ప్రత్యేకం
- నేటికి కొనసాగుతున్న ఆచారాలు

విశాలాంధ్ర - ఆలూరు: మార్చి 13వ తేదీన గురువారం నాడు చలువప్ప, ఉచ్చిరప్ప తాతల రథోత్సవం అంగరంగ వైభవంగా జరగనున్నట్లు గ్రామ పెద్దలు, సమస్త భక్త బృందం తెలిపారు. కర్నూలు జిల్లా ఆలూరు మండలంలోని పెద్దహొతురు గ్రామంలో వెలసిన ఉచ్చిరప్ప, మారకట్టు గ్రామంలో వెలసిన సలుపప్ప 13వ తేదీన ఉదయం గణపతి పూజ, సర్వదేవత మండలపూజ, ఋత్వి హారణ,శ్రీ తాత వార్లకు పంచామృతభిషేకం, అష్టోత్తర, శతనామబిల్వ పూజ, 8 గంటల నుండి గణపతి, నవగ్రహ, సుదర్శన రుద్రహెూమం విశ్వ బ్రహ్మ హెూమం, జయది పూర్వహుతి, మహా మంగళ హారతి, కుష్మాండ బలి, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే రోజు సాయంత్రం బ్రహ్మ రథోత్సవము జరుగును. మార్చి 14వతేది సంస్కృతి, 15న వసంతోత్సవం, అనంతరం చలువప్ప తాత ఉత్సవ మూర్తి ఊరేగింపుతో గ్రామొత్సవము జరిపి మారకట్టు గ్రామము చేరును. పూజ హెూమము, కార్యక్రమములు జరుగును. ఉచ్చిరప్ప తాత దేవాలయమునకు 75 అడుగుల రాజా (గాలి) గోపురం నిర్మించారు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా స్వాముల వారి పురాణ గాథలను పరిశీలిస్తే. నేటి ఆధునిక యుగంలో కూడా సంప్రదాయాలు, నమ్మకాలు, ఆచారాలు, కట్టుబాట్లను పాటిస్తున్నారు. పెద్ద హెూతురు గ్రామ వాసులు, స్వామి వారి చరిత్ర పుటల్లోకి వెళితే మరకట్టు గ్రామంలో వెలసిన శ్రీ చలువప్ప తాత, పెద్ద హెూతురు గ్రామంలో వెలసిన శ్రీ ఉచ్చిరప్ప తాత వీరువురు సోదరులు కావడం విశేషం. వీరు 16 వ శతాబ్దానికి చెందిన వారని పురాణాలు వెల్లడిస్తున్నాయి. వీరు అనేక మహిమలు చూపి కొలిచేవారికి కొంగు బంగారంగా మారారు. అస్పరి మండలం లోని కైరుప్పలలో ఉచ్చిరప్ప తాత స్వయంగా ఇనుమును కరిగించి పోతపోసి వీరభద్ర స్వామి వారికి ధ్వజ స్థంభం చేశారని పురాణాలూ వెల్లడిస్తున్నాయి. ఆ ధ్వజ స్థంభం పై నేటికి శాలివాహన శాసనమును మనం చూడవచ్చు. అలాగే కర్ణాటకలో ఉన్న హంపి క్షేత్రంలో జరిగే విరూపాక్షి స్వామి వారి రథోత్సవాన్ని తిలకించేందుకు తాతలు ఇరువురు అక్కడికి వెళ్లారు. విజయనగర రాజులు విరుపాక్షి స్వామికి చేయించిన నాగబారణంతో పూజించి నేను గొప్ప, నేను గొప్ప, అని వాదోపవాదాలు చేసుకుంటూ నాగభారణంను తుంగభద్ర నదిలోని సుడిగుండంలో పడవేశారు. దాన్ని బయటకు తీసేందుకు అనేకమంది సాదు, సంతువులు సుడిగుండం లోకి దూకి ప్రాణాలు పోగొట్టుకోగా. అక్కడే ఉన్న శ్రీ చలువప్ప తాత ఆ నాగభారణం ను తీసుకురావలని ఉచ్చిరప్ప తాతను ఆదేశించాడు. అన్న ఆదేశానుసారం ఆ సుడిగుండం లోకి దూకి మూడు రోజుల తరువాత నాగధారణం ను తలపై ఉంచుకుని బయటకు వచ్చినట్లు పురాణాలు వెల్లడిస్తున్నాయి. వేటికి ఆ నాగభారణం తాత గారి నిజ సమాధి పై ఉండటం విశేషం. కోటిమునులకు మేటి ముని అయిన తంగరదోణ చింతల మునిస్వామి చిరుతపులి పై పెద్ద హెూతురుకు వస్తుండగా, అతనికి ఎదురేగేందుకు ఉచ్చిరప్ప తాత మొండిగోడపై నల్లని కంబళి పరుచుకుని దానినే ఒక వాహనంగా తీసుకుని చింతల మునిస్వామికి ఎదురెళ్లి కుశల ప్రశ్నలు వేసుకుని సంతోషించి నారని అయన మహిమలను భక్తులు నేటికీ నెమరేసుకుంటున్నారు. ప్రతియేడాది జరిగే రాథోత్సవం రోజున గ్రామానికి చెందిన దళితులు మేళా తాళలతో ఊరేగింపుగా వచ్చి రెండు అడుగుల పొడవు ఉండే పాదుకలను ఉచ్చిరప్ప తాతకు బహుంకరిస్తారు. వాటిని పూజారులతో సహా ఎవరు తాక కుండానే వాటిని ఆలయం ఎంతో పవిత్రంగా భద్రపరుస్తారు. వీటిని తొడిగి స్వామి గ్రామంలో పర్యటిస్తాడని గ్రామస్తుల నమ్మకం. ఈ పాదారక్షలు ఏడాది లోపు సమిసిపోతాయని భక్తులు చెబుతున్నారు. ఎన్నో ఏళుగా దళితులు స్వామివారికి చెప్పులు బహుకరించడం అనవాయితీగా వస్తోంది దళితులు చెబుతుండటం విశేషం.

మేడ లేని గ్రామంగా పెద్దహెూతురు ప్రత్యేకం - చంద్రమౌళేశ్వర స్వామి : గ్రామంలో వెలసిన అవదూత ఉచ్చిరప్ప తాత ఆలయం కన్నా ఇంచు ఎత్తు ఎక్కువగా ఇళ్ల నిర్మాణం చేపట్టరు. గ్రామంలో 4 వేల కుటుంబాలు, 10 వేల మందికి పైగా నివసిస్తున్నారు. చాలామంది. భూస్వాములు, ధనవంతులు ఉన్నప్పటికీ ఎవరు కూడా రెండు అంతస్థుల భవనాన్ని మాత్రం నిర్మించుకోరు ఒకవేళ నిర్మిస్తే ఆర్థికంగా చితికిపోతామని వారి నమ్మకం. గతంలో గ్రామంలోని ఓ భూస్వామి ఆలయ ఎత్తుకు మించి రెండు అంతస్థుల భవన నిర్మాణాన్ని చేపట్టి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని గ్రామం వదిలి వెళ్లిపోయినట్లు గ్రామస్థులు చెబుతున్నారు. ఇప్పటికి ఇల్లు మూతపడి ఉంది. ఇలాంటి మహిమలు కొల్లలుగా చూపి తమ నిజ స్వరూపాన్ని భక్తులకు చూపారు. అప్పటి నుండి నేటి వరకు తాతల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. అదేవిధంగా పెద్దహెూరాతురు లో వెలసిన ఉచ్చిరప్ప తాత దేవాలయానికి దాతల సహకారంతో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు ఏటా జరిగే రథోత్సవానికి కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ నుంచి వేలాది మంది భక్తులు హాజరౌతున్నారు తెలిపారు.